# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 30 ఏప్రిల్ 2024 పేజీలు 8


## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు...
# వజ్రాయుధం..!

- సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్ లకు ఓటర్ అవగాహన కార్యక్రమం.
- 40% వికలాంగత్వం ఉన్నవారికి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం.
- పోలింగ్ స్టేషన్లో అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు.
- పిడబ్ల్యూడి ఓటర్ల కోసం సాక్ష్యం అనే యాప్ ని ప్రవేశపెట్టిన ఎన్నికల సంఘం.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలోని సీనియర్ సిటిజన్ లు, ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈవీఎంలు వివి ప్లాట్ ల ద్వారా ఓటు వేసే విధానంపై ఈ సందర్భంగా వృద్ధులు ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు అవగాహన కల్పించారు. 40% వికలాంగత్వం నుండి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు ఇంటివద్దని ఓటు హక్కును వినియోగించుకుని సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు.


వివరాలు 2లో


## పెద్దవాగులో...
# కబ్జాలు..!

ఇంద్రేశం మాజీ సర్పంచ్ బండి హరిశంకర్, మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి ఇరిగేషన్ ఇరిగేషన్,తహసిల్దార్,పంచాయతీ కార్యదర్శి లకు ఫిర్యాదు



పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఇంద్రేశం పెద్దవాగులో కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంద్రేశం మాజీ సర్పంచ్ బండి హరి శంకర్, మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి లు అధికారులను డిమాండ్ చేశారు. ఇంద్రేశం లోని పెద్ద వాగు, ( పాముల వాగు) కబ్జాల పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం ఇరిగేషన్ ఇరిగేషన్,తహసిల్దార్,పంచాయతీ కార్యదర్శి లకు ఫిర్యాదుచేశారు.


వివరాలు 2లో


## ఎన్నికల్లో సెక్టోరియట్ అధికారులది...
# కీలకపాత్ర..!

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , సాధారణ ఎన్నికల పరిశీలకులు, గోపాల్ జి తివారి.




వివరాలు 2లో


# బీరప్ప జాతరకు హాజరైన మంత్రి

మేజర్ న్యూస్ పుల్కల్; మండల కేంద్రంలో జరుగుతున్న బీరప్ప జాతరకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అంతకుముందు గోపాలకృష్ణ కురుమ సంఘం వారు ఘనంగా స్వాగతం పలికారు భాజా భజంత్రీల మధ్య టపాకాయలు కాలుస్తూ అలయ ప్రాంగణంలో గజమాలతో సత్కరించారు తర్వాత బీరప్ప జాతరకు వచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గుడిలో దేవుని ఎలా పెడతామో అలాగే ప్రతిరోజు ఒక కుటుంబం గుడిలో దీపం పెట్టి నైవేద్యం పూజ పునస్కారాలు చేసిన యెడల గ్రామంతో పాటు ప్రజలు ఆనందంగా సుఖశాంతులతో ఉంటారని ఆయన తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, గోవర్ధన్, బోయిని శ్రీనివాస్,





పుల్కల్ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నె విట్టల్, సిడిఆర్ యువసేన అధ్యక్షుడు గాండ్ల విక్రం, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఇమ్రాన్ , యువజన సంఘాల మండల అధ్యక్షులు బోయిన దామోదర్ , బీసీ సంఘం అధ్యక్షులు కోడూరు రవీందర్, గోపాలకృష్ణ కురుమ సంఘం పుల్కల్ అధ్యక్షులు దప్పురి రాజు, మంగలి రాజు,నరేందర్, పాండు, బెస్త మహేష్, ఫక్రుద్దీన్, సాజిద్, దత్తు, నగేష్ కార్యకర్తలతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీరప్ప స్వామి భక్తులు తదితర ప్రజలు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 30 ఏప్రిల్ 2024

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు... వజ్రాయుధం..!



మొదటిపేజీ తరువాయి...

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పాటు మెదక్ జిల్లాలోని మెదక్ పార్లమెంటు పరిధిలోకి వచ్చి సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం అన్ని పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ఏర్పాటు రాంపుల ఏర్పాటు తాగునీరు ఇతర మౌలిక వసతుల ఏర్పాటు కల్పించినట్లు తెలిపారు. 80 సంవత్సరాలు పైబడిన నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్లకు ఇంటివద్దని ఓటు హక్కు వినియోగించుకునేలా ఆయా వారి ఆయా పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు నిర్ణయిత ప్రొఫార్మాలు ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం సాక్ష్యం అనే ఆప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఓటు హక్కు వినియోగం కోసం దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈనెల 25 నుండి జిల్లాలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . కంటి చూపు లేని వారు బ్రెయిలీ లిపి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లు వికలాంగులు తో అధికారులు ఓటు హక్కు ను తప్పకుండా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు ట్రాన్స్ జెండర్ ల కు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి మాట్లాడుతూ★ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ శాతం పెంచాలని ప్రజాస్వామ్యనీ ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్లు, వికలాంగులు, అధికారులు ఓటర్ల తో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి డబ్ల్యు, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అఖిలేష్ రెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్లో ట్రాన్స్జర్ జెండర్లు వికలాంగులు పాల్గొన్నారు.



# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంచేందుకు నూతన దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## ఎన్నికల్లో సెక్టోరియట్ అధికారులది...

# కీలకపాత్ర..!



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సెక్టోరియల్ అధికారులు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో సజావుగా నిర్వహించడంలో సెక్టార్ల అధికారులు కీలక వ్యక్తులు అన్నారు. తమ విధులను సమర్థవంతంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు నిబద్ధతతో సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు . సెక్టోరియల్ అధికారి తమ పరిధిలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పనతో పాటు ఈవీఎంలు పాట్లు హ్యాండ్ బుక్ పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం మాకు పోలింగ్ నిర్వహణ పై పూర్తి అవగాహన హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని సూచించారు . ఎన్నికలు విధులు నిర్వర్తించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ సిబ్బంది తరలింపు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సెక్టోరియల్ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని ఎన్నికలు ప్రశాంతంగా సదువుగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని తప్పులు జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు పోలింగ్ పూర్తి అయ్యేవరకు తీసుకోవలసిన అన్ని జాగ్రత్తల పట్ల మాకు పోల్ ఈవీఎంలు వివి ప్యాట్లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రే?నర్లు వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు సెక్టోరియల్ అధికారులకు వివి పాట్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజా రాణి, ట్రై నీ కలెక్టర్ మనోజ్ , ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .



# పెద్దవాగులో... కబ్జాలు..!

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఇంద్రేశం గ్రామం శివారులో గల పెద్దవాగు లో సర్వే నెంబర్ 178 లో గల బప్పర్ జోన్ లో బచ్చుగూడ కు చెందిన ఎల్ నరసింహారెడ్డి కబ్జా చేసి అందులో మట్టి నింపుతున్నారనిఆరోపించారు. వాగులో కలవకుండా కల్వర్టును మూసివేసి అక్రమ నిర్మాణాలు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణం వల్ల వాగులోకి నీటిని వెళ్ళనీయకుండా కొట్టుకుపోతుందని అలాగే రహదారి ఇరువైపులా ఉన్న నిర్మాణాలనుప్రమాదము పొంచి ఉందని అన్నారు. ఇట్టి అక్రమ నిర్మాణాలు చేపట్టిన నరసింహారెడ్డి పై చర్యలు తీసుకోవడంతో పాటు క్రమ నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ఈ నిర్మాణాలను ఆ పని ఎడల జిల్లా అధికారులకు సైతం కలుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి, సాయి గౌడ్, నవీన్ రావు, రవీందర్ బాబు, శివరాజ్, ప్రభాకర్ రెడ్డిసిటిజన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**FORMAT C-1**

(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal cases

( As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011(Public Interest Foundation &Ors. Vs Union Of India &Anr,)

Name and address of Candidate : **NEELAM @ NILAM MADHU**
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **General Election House of People (Lok Saba)-2024**
Name of Constituency : **Medak Parliamentary Constituency**

**I NEELAM @ NILAM MADHU, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents**

(A) Pending Criminal Cases

| SL. No. | Name of the court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) | |
|---|---|---|---|---|---|
| 1 | Hon'ble JFCM at Sangareddy | FIRNo.864/ 2024PS-Patancheru | Investigation stage | Section188 r/ws. 109 of Indian Penal Code | Alleged that Neelam Madhu has is gathering voters through his mobile for canvassing on polling day |
| 2 | Hon'ble JFCM at Sangareddy | FIR No 1003/ 2023PS – Petbasheerabad | Investigation stage | Section 171(B) r/ws. 171 (E)of IPC and Section 34(F) of Telangana Excise Act. | Alleged that Neelam Madhu engaged people to distribute liquor to the public. |
| 3 | Hon'ble JFCM at Sangareddy | FIR No 828/ 2023PS - Patancheru | Investigation stage | Section 341, 506 r/ ws. 34 and Section 24 r/ws. 26 of Telangana Police District Act. | Alleged that Neelam Madhu threatened opponent party members by showing index finger and violated model code of conduct rules on 10/ 11/2023 |
| 4 | Hon'ble JFCM at Sangareddy | FIR No 284/ 2023PS – BDL Bhanur | Investigation stage | Section 171B, 171E, 188 r/ws.109 of IPC | Alleged that under the direction of Neelam Madhu, Kummari Shiva Kumar, Vanga Vikram Reddy were found distributing money to voters |
| 5 | Hon'ble JFCM at Sangareddy | FIR No 477/ 2023PS – Ameenpur | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission |
| 6 | Hon'ble JFCM at Sangareddy | FIR No 691/ 2023PS – Patancheru | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way – 65 firing Crackers... |
| 7 | Hon'ble JFCM at Sangareddy | FIR No 85/ 2023PS – Jinnaram | Investigation stage | Section 147, 148, 109, 452, 324, 306/ 511 r/w Section 149 of IPC | Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences... |
| 8 | Hon'ble JFCM at Sangareddy | FIR No 284/ 2023PS – Patancheru | Investigation stage | Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC | Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved |
| 9 | Hon'ble JFCM at Sangareddy | FIR No 191/ 2023PS – Patancheru | Investigation stage | Section 188, 290 of IPC and Section 3 of PDPP Act | For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic |
| 10 | Hon'ble JFCM at Sangareddy | FIR No 192/ 2023PS – Patancheru | Investigation stage | Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC | Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur |
| 11 | Hon'ble JFCM at Sangareddy | FIR No 338/ 2022PS – Patancheru | Investigation stage | Section 420, 406, 120B, 447 of IPC | Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu.... |
| 12 | Hon'ble JFCM at Sangareddy | FIR No 149/ 2022PS – Patancheru | Investigation stage | Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC | Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu... |
| 13 | Hon'ble JFCM at Sangareddy | FIR No 687/ 2021PS – Patancheru | Investigation stage | Section 420 of IPC | Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him" |
| 14 | Hon'ble JFCM at Sangareddy | FIR NO 376/ 2021PS – Patancheru | Investigation stage | Section 447, 427, 504 & 506 of IPC | Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions... |

**B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES**

| SI No. | Name of Court & punishment impose (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nill | Nill | Nill | Nill |

S/d
MATTIPALLY SAIDULU

## గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి, కొండపాకలో...

# నీలం మధుకు జన నీరాజనం

- భారీగా తరలివచ్చిన ప్రజలు.
- కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి, బుద్ధి చెప్పాలి.
- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు.
- తెలంగాణను భ్రష్టు పట్టించి కోట్లు కొల్లగొట్టారు.



గజ్వేల్ / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మదు ఎన్నికల ప్రచారం సోమవారం రోజున గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుకునూరు పల్లి, కొండపాక లో కోలాహలంగా జరిగింది. రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అభ్యర్థి రోడ్ షో నిర్వహించారు. మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పోరేషన్ భూనీరెడ్డి తదితరులకు పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు నెత్తిన తలపాగ ధరింపజేసి, ఘనంగా సన్మానించారు. మంత్రి కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హరీష్ రావు రాజీనామా చేయకుంటే ఘేరావ్ తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానంటున్న అతను తన రాజీనామాతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్టు లోపే రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం ఖాయమని పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేసేంతవరకు కాంగ్రెస్ అధ్వర్యంలో ఎక్కడికక్కడ అతన్ని ఘేరావ్ చేస్తామని పేర్కొన్నారు. ఇకపోతే గత ముఖ్యమంత్రి కి బుద్ధి చెప్పాలంటే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న సీఎం గజ్వేల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు ఇక్కడి ప్రజల పట్ల ఆయనకు ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. బిఆర్ఎస్, బిజెపిలో ఒక్కటేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునేందుకు ముందుకు వస్తున్నారని విమర్శించారు. వారి మాటలు నమ్మి మోసపోతే బ్రిటిష్ పాలనను చూడాల్సి వస్తుందన్నారు. ఒక్కసారి అలోచన చేసి, పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

### ఇందిరా హయంలోనే అభివృద్ధి.

: ఎంపీ అభ్యర్థి నీలం మధు....

ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయాంలోనే మెదక్ ప్రాంతం అభివృద్ధి జరిగిందని, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు దక్కాయని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాల వారీగా జాబ్ మేళా నిర్వహించి, యువతకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు, అలాగే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఓటర్లకు హామీ ఇచ్చారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ మరియు మండలంలో పలు గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ని తప్ప ప్రజలు వేరే ఏ పార్టీని కూడా నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసమై అనేక పథకాలను ముందు ముందు గా చేపట్టబోతుందన్నారు కాబట్టి ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పట్నం సుభాష్ రాయిపాడ్ రమేష్ కంది కృష్ణ కౌన్సిలర్ నాగరాజు గుండు రవి శంకర్ వాహెబ్ కడల ఆంజనేయులు సాబెర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట ప్రతినిధి. మేజర్ న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేశారని అందుకు దేవుడు వరమిచ్చినట్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు ఉంటున్నాయని రాబోయే రోజుల్లో త్వరలోనే బిఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమాములు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పూజల హరికృష్ణ అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేటలో మదన్మోహన్ తర్వాత కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. వారందరి కోసం సిద్దిపేటలో నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయానికి ప్రజలు వివిధ అధికారులు వచ్చి సమస్యలు విన్నవించుకుంటున్నారని వాటన్నిటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసే ఇదే స్ఫూర్తిని పార్లమెంటు ఎన్నికల్లో కొనసాగిద్దామని అన్నారు. నాయకులకు కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ తప్పేట శంకర్ రెండో వార్డ్ అధ్యక్షులు నాయిని సాయి మల్లు మహిళా సంఘం అధ్యక్షురాలు రాజమణి కౌన్సిలర్స్ బుచ్చిరెడ్డి సాకి ఆనంద్, కుమార్. శ్రీనివాస్ గౌడ్ ,రాజ్ బహదూర్. సాంబమూర్తి ,నాయిని నరసింహారెడ్డి ,కలేమ్ముద్దీన్ . వహీద్ ఖాన్ ,వంద్ వహాబ్ గయాజుద్దీన్, ఎల్లవా బీజనీ .దాస అంజయ్య. బిల్లా ఇస్తారి మోత్కూరి శ్రీనివాస్ బాలమల్లు యాదగిరి బెల్ల సుధాకర్ సంతోష్ బాల్నర్సు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వర్ధిల్లాలి

-మేడే సందర్భంగా ప్రదర్శన సభ జయప్రదం చేయండి
-సిఐటియు ఆఫీసులో మే డే కరపత్రం విడుదల
-సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం, సంక్షేమం కోసం ఎనిమిది గంటల పని విధానం కోసం రాబోయే కాలంలో కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. నేడు సోమవారం సదాశివపేట సిఐటియు అఫీసులో మేడే కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరం మే 1 అమెరికా చికాగో నగరంలో ఎన్ని గంటల పని విధానం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన తీస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కార్లపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కొంతమంది చనిపోయారు అనేక మందికి గాయాలయ్యాయి అప్పటినుండి ఇప్పటివరకు మే 1న కార్మికులందరూ మేడే ఉత్సాహపూరితంగా జరుపుకుంటున్నారు.

ఎనిమిది గంటల పని విధానం అప్పటినుండి ప్రపంచం మొత్తం అమలవుతుంది. కానీ నేటి పాలకులు కేంద్ర బిజెపి ప్రభుత్వం మేడే స్ఫూర్తికి విఘాతం కలిగించే ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటలు పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది కార్మికుల కనీస సంక్షేమం లేకుండా చేస్తుంది. యూనియన్లు పెట్టుకొనియ్యకుండా చట్టాలు తెస్తుంది, ఈ నేపథ్యంలో సదాశివపేట పట్టణంలో మేడే సందర్భంగా ప్రదర్శన సభ ఉంటుంది కావున ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పారిశ్రామిక ప్రాంత కార్మికులు అంగన్వాడీ, అశ , గ్రామపంచాయతీ కార్మికులు,విఓఏ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు ,గ్రామ సేవకులు ,బస్సు డ్రైవర్స్ అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ జి శ్రీనివాస్, శ్రీనివాస్, ఏ సట్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఘన స్వాగతం పలికిన కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి

- భారీగా తరలివచ్చిన బొల్లారం మున్సిపల్ ప్రజలు
- ఎంపీ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటు వేయాలి
- కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు,పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ కి బొల్లారం 15వ వార్డు కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి,ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.లక్ష్మారెడ్డి లు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.వారితో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.సంతోష లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని అత్యధిక మెజారిటీతో విజయం సాధించి తీరుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పి.ఎల్ ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్ర రెడ్డి

## భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు



జిన్నారం మేజర్ న్యూస్:మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉపందుకుంది. ఆదివారం రాష్ట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు దాదాపు 2,000 మంది పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన భారీ ర్యాలీ కార్యక్రమంలో మెదక్ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ వీధుల గుండా కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పారిశ్రామిక వాడలోని ప్రజలు ర్యాలీకి బ్రహ్మరథం పట్టారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ముఖ్యంగా నాటి ప్రభుత్వ పథకం డబుల్ బెడ్ రూమ్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు దక్కలేదని అన్నారు. బి.సి,మైనారిటీ పథకాలు కేవలం ఐదుగురికి మాత్రమే ఇచ్చి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందంటూ మండిపడ్డారు. పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు ఎక్కడ వచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. పేదలకు పక్కా ఇల్లు, 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్నా అర్హులకు కొంతమందికే రిజిస్ట్రేషన్లు అయ్యాయని 59 జీవో కింద చాలామంది డబ్బులు కట్టి మోసపోయారని అర్హులందరికీ రిజిస్ట్రేషన్ చేయకపోవడం నాటి ప్రభుత్వ చేతకానితనానికి సిగ్గుచేటు అన్నారు. ఈ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్, బి.జె.పిల'ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ... పారిశ్రామిక వాడలోని ఓటర్లు తనను గెలిపిస్తే వారి కష్ట:సుఖాల్లో అండగా ఉంటానన్నారు. బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేలా కార్యచరణ రూపొందిస్తానని తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులు అందించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానన్నారు. మినీ ఇండియాగా పేరొందిన బొల్లారం ఓటర్లు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి , కౌన్సిలర్లు పి.సంతోష లక్ష్మ రెడ్డి , గోపాలమ్మ , చంద్రయ్య , ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి , జిన్నారం మండల్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , స్థానిక నాయకులు లక్ష్మా రెడ్డి , సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు , రమణయ్య , చక్రపాణి , వెంకటయ్య , చంద్రారెడ్డి , దిననాథ్, నర్సింహారాజు , మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , శేఖర్ , శంకర్ , రవితేజ , దిగంబర్ , బషీర్ , శివసాయి , ఇమ్రాన్ , నవీన్, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వేసవి శిక్షణా తరగతులు



గజ్వేల్/ సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : శ్రీ సరస్వతీ విద్యా మందిర్ గజ్వేల్ పాఠశాల యాజమాన్యం అధ్వర్యంలో సోమవారం రోజున పాఠశాల ప్రాంగణంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించడం జరిగిందనీ పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు హరిణా పవన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ ఎలెక్ట్రిసిటీ ఏ.ఇ. మారూతి మాట్లాడుతూ ఉత్తమ వ్యక్తుల నిర్మాణం కోసం శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు . ఈ విద్యా సంవత్సరంలో శిశు తరగతి నుంచి ఏడవ తరగతి వరకు క్లాసులు నడిపించడం జరుగుతుందనీ, వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఒక్కో తరగతి పెంచుతూ హై స్కూల్ వరకు క్లాసులు నడిపించడం జరుగుతుందనీ, ఈ పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం కూడా నేర్పి పిల్లలను ఉత్తమ వ్యక్తులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని ప్రదానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలిపారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి డా. మంద సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి డిజిటల్ క్లాసులు ప్రారంభించడం జరుగుతుందనీ, పిల్లలకు ఇతర పాఠశాలకు దీటుగా నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. ప్రబంధకారిణి సభ్యులు డా.ఆకుల నరేశ్ బాబు మాట్లాడుతూ నేటి యువతరంలో శారీరక, మానసిక, ప్రాణిక, సాంస్కృతిక , ఆధ్యాత్మిక, ధార్మిక, నైతిక విలువలను పెంపొందించి, వారిలో సర్వాంగీన వికాసం కలుగజేసి, ఉత్తమ వ్యక్తులుగా తీర్చి దిద్ది, తద్వారా ఉత్తమ సమాజ నిర్మాణం కోసం ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని మన గజ్వేల్ లో నిర్వహించడం జరుగుతున్నది. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.( ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగాల రంగాచారి, శ్రీ ప్రసన్న లక్ష్మి, శిక్షకులు దొంతి రమేశ్, లక్ష్మీ పద్మజ, సాయి బాబు, నరేందర్, నవీన్, అరవింద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంట్రీ పరీక్షఫీజు మరియు రీకౌంటింగ్ దరఖాస్తు

**చివరి తేదీ మే 2 -ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఈ నెల 24 వ తేదీ రోజున ప్రకటించబడినవి . ఈ ఫలితాలు లో ఫెయిల్ అయిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర, రెండవ సంవత్సర విద్యార్థులు వారి పరీక్ష ఫీజులను మే నెల 2 వ తేదీ లోపు వారు చదువుతున్న , చదివిన కళాశాలలో చెల్లించవలెను . మే నెల 2 వ తేదీ తర్వాత ఫీజు చెలింపుకు అవకాశం లేదు . ఇంప్రూమెంట్ రాయదలచిన మొదటి సంవత్సర విద్యార్థులు కూడా ఫీజులు మే నెల 2 వ తేదీ లోపుగా వారి వారి కళాశాలలో చెల్లించవలెను .రీకౌంటింగ్ కొరకు దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు కూడా మే నెల 2 వ తేదీ లోపుగా వారికీ దగ్గరగా ఉన్నా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి . అన్ని మెనేజెమెంట్ల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ గడువు తేదీ లోపుగా ఫెయిలైయున్న విద్యార్థుల నుండి ఫీజులు సేకరించి ఆన్ లైన్ ద్వారా ఇంటర్మీడియట్ బోర్డు కు చెలించుటకు ఆదేశాలు జారీచేయనైనది .మే నెల తేదీ 24 నుండి జూన్ 1 వ తేదీ వరకు ఐ పేస్ -మే -2024 పరీక్షలు నిర్వహించబడును.ఈ అవకాశాన్ని విద్యార్థులుఅందరూ వినియెగించుకోవాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ తెలిపారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా



గజ్వేల్ / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతు తెలుపుతూ, కరపత్రాలను పంచుతూ,గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటి ఇంటి చేరవేస్తూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోనే ఒకటో వార్డులో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి సోమవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే గజ్వేల్ కి గుర్తింపు తీసుక వచ్చింది ముమ్మాటికీ కెసిఆర్ అని అన్నారు.ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి మద్దతు తెలిపే నైతిక బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను కోరారు. ఎంతో అనుభవం కలిగిన వెంకట్ రామ్ రెడ్డి ని మన పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టాడనీ తెలిపారు. వెంకట్ రాంరెడ్డి తన సొంత నిధులతో 100కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి కార్యకర్తల కు , బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్య మరియు ఉచిత వైద్యం అందిస్తానని తెలపడం అభినందనీయం అని అన్నారు. గెలిచిన తోమిది నెలలోని ఐదు కోట్లతో ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ కట్టి, ఒక రూపాయికే ఎటువంటి ఖర్చు లేకుండా ఫంక్షన్ హాల్ అందించడం వెంకట్ రామ్రెడ్డి గొప్ప మనసుకు నిదర్శనం అని తెలియజేసారు. వాస్తవ విషయాలను గ్రహించి వెంకట్ రామ్ రెడ్డి ని గెలిపించు కోవాలని తెలియజేసారు. మెదక్ గడ్డ అంటేనే టీఆర్ఎస్ పార్టీ అడ్డ అని ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల స్పందన చూస్తే మెదక్ లో వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు వార్డ్ కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, రహీం, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, తలకొకల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కో ఆప్షన్ ఇస్మాయిల్, షరీఫా ఉమర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, నర్సింగ రావు, తుమ్మ నర్సింలు, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు కరీం, పట్టణ యత్ అధ్యక్షుడు స్వామి చారి, 9 వార్డ్ అధ్యక్షులు మామిడి శంకర్, 8 వ వార్డ్ అధ్యక్షులు పోచయ్య, మహిళలు ఫర్జన, రజియా, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సలాక్ పూర్ గ్రామంలో సిపిఎం నాయకుల ఇంటింటి ప్రచారం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో సిపిఎం పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలని సోమవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ హాజరై ప్రచార కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం గత పదివేల పాలనలో మనదేశ లౌకిక ప్రజాస్వామ్యక విలువలు అస్తిత్వం సంక్షోభంలో చిక్కుకుపోయిన నేపథ్యంలో లోక్సభ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. మోడీ పాలనలో మతోన్మాద ప్రభుత్వం దేశంలో కార్మికులు కష్టజీవుల మీద దాడులు తెగ పెడుతుందని అన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశకర మత రాజకీయాలతో ప్రజలను విడదీస్తుందని బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ మీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దయ్యాల కనకయ్య, మండల కమిటీ సభ్యులు ఎండి షఫిక్ అహ్మద్, పార్టీ నాయకులు చేవెళ్ల శంకర్, గూడా బాల్ రెడ్డి, సిద్ధి లింగం, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగదు సీజ్ చేసిన అక్కుర్ పేట / భూనీపల్లి ఎస్సై రవికాంత్ రావు



అక్కుర్ పేట / భూనీపల్లి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున అక్కుర్ పేట / భూనీపల్లి మండల పరిధిలోని బార్డర్ చెక్ పోస్ట్ వద్ద స్థానిక ఎస్సై రవికాంత్ రావు అధ్వర్యంలో స్టాటికల్ సర్వే లెన్స్ టీం సిబ్బందితో కలిసి సర్ప్రైజ్ వాహనాలను తనిఖీలలో బాగంగా ఆర్టీసి బస్సులో తనిఖీ చేయగా కామారెడ్డి కి చెందిన మాధవరెడ్డి వద్ద ఎలాంటి ఆదారాలు లేకుండా 1,02,000 ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డబ్బులు డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు సంబంధిత బాధితులు సరియైన ఆధారాలు తీసుకొని వెళ్లి డబ్బులు రిలీజ్ చేసుకోవాలని సూచించారు. చెక్పోస్టు స్టార్ట్ కల్ సర్వే లైన్స్ టీమ్స్ వద్ద విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు షిఫ్టులుగా 24చీ7 విధులు నిర్వహించాలని తెలిపారు. రాత్రి సమయంలో వాహనాలు తనిఖీ చేసేటప్పుడు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి



మర్కుక్ మేజర్ న్యూస్: నెరవేరని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, ఎంపీపీ పాండుగౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,పేర్కొన్నారు. మండలంలోనిభవానందాపూర్ గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామాలలో సోమవారం ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ సీఎం కేసీఆర్ మండలం కావడంతో జిల్లాలోనే మండలం నుండి అత్యధిక కోట్లు వేసి గెలుపులో కీలకపాత్ర పోషించాలనిహోటల్ రన్ కోరారు. అలాగే గ్రామ సమీపంలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లిఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గడ్డం ప్రసాద్, నాగరాజు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల కనుకయ్య, లక్కాకుల నరేష్, రాందాస్ గౌడ్, రామచంద్రం, దుర్జన్ సింగ్, నర్సింలు, వెంకటేష్, రామ్ సింగ్, జుగ్ రాజ్ సింగ్, ఐలేని, శ్రీశైలం, రామ్ రెడ్డి, దశరథం, తదితరులు పాల్గొన్నారు

# ఖాకీ దుస్తుల్లో కరుణ ఉందని నిరూపించుకున్న ట్రాఫిక్ పోలీస్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :విది నిర్వహణ బాధ్యతల్లో కఠినంగా వ్యవహరించినప్పటికీ ఖాకీ దుస్తుల్లో కరుణ ఉందని ట్రాఫిక్ పోలీస్ అఖిల్ నిరూపించుకున్నారు.వివరాలలోకి వెళితే జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం అందుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి సోమవారం రోజున బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ చౌకన్ పల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్యనాథ్ పాటిల్ మనుమడ్ల నూతన వస్త్రాధారణ వేడుకకు హాజరై అ చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షట్కార్ ఈ కార్యక్రమంలో వారి వెంట వైద్యనాథ్ పాటిల్ నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ మాజీ సర్పంచ్ పల్లవి పరుశరామ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి.. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా...

**నేటి ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలి... జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మరోసారి ఆశీర్వదించి తనని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిలపల్లి ఎంపిటిసి దామోదర్.. శివయ్య పల్లి బూరుగుపల్లి టింకటి గ్రామాలకు చెందిన పలువురు యువకులు పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ నేడు అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.. బిజెపితోనే భారతదేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని మూడోసారి బిజెపికి ఓటు వేసి గెలిపించాలన్నారు.. గ్రామీణ ప్రాంతాలలో బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్.. సుభాష్ గంగారెడ్డి సాయిలు వెంకయ్య సురేందర్ రెడ్డి సంగమేశ్వర్ మంగలి కృష్ణ.. సురేష్.. సాయిలు.. బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపును జీర్ణీంచుకోలేక

**అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్నదుష్ప్రచారం మానుకోవాలని..**
**కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బూరని శ్రీకాంత్ హెచ్చరిక...**



దుబ్బాక మేజర్ న్యూస్: నాగర్ కర్నూలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు పై అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ దుష్ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక పట్టణ యూత్ అధ్యక్షులు కరాటే మాస్టర్ బూరని శ్రీకాంత్, పిఏసిఎస్ వైస్ ప్రెసిడెంట్ కాల్వ నరేష్ కాంగ్రెస్ నాయకులు తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపును తట్టుకోలేక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమస్తే తెలంగాణ పేపర్లో సోషల్ మీడియాలో మాదిగలను పట్టించుకోవడం లేదు అహంకారి అని దుష్ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. మిస్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. బీఎస్పీ పార్టీని గుండిగ విస్కీ దళితుల ఆత్మగౌరవాన్ని దగ్గర తాకట్టు పెట్టిన నువ్వు దళిత ద్రోహివి. సిరిపూర్ ప్రజలు నీకు డిపాజిట్ కూడా ఇవ్వలే ఈ చిల్లర రాజకీయాలతో మరోసారి నాగర్ కర్నూల్ ప్రజలు నీ రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తారన్నారు. ప్రవీణ్ కుమార్ దళిత ద్రోహివి నీకు సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కల్వ నరేష్.కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగము అధ్యక్షులు బురాని శ్రీకాంత్ .సల్కం మల్లేష్ యాదవ్.తునికి సురేష్. గడ్డం శ్రీనివాస్. ఆకుల దేవేందర్. మల్లుగారి రామచంద్రారెడ్డి. తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తట్టు కోవడానికి అంబలి కేంద్రాన్ని ప్రారంబించిన..
# నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండలంలోని పోతారం గ్రామంలో సల్కం మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన అంబలి కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సల్కం మల్లేశం ప్రతి యేట పేద ప్రజలకు యువకులకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే కార్యక్రమం అని పొగిడారు. వేసవి కాలంలో వడ దెబ్బకు అంబలి ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కదుదూరి నరేందర్ రెడ్డి,పోతారం గ్రామ మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, బాస మధు,గడ్డం శ్రీనివాస్ గౌడ్, ఆకుల భరత్, అనంతుల రాజు,ఐరేని సాయితేజ గౌడ్, హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో మండుతున్న ఎండలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఆస్మా క్లినిక్ డాక్టర్ సలావుద్దీన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలుగు రాష్ట్రాల్లో ఎండలు తీవ్రతంగా ఉన్నాయి మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సలావుద్దీన్ సూచించారు ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగానే ఎండలు బారీ నుంచి అతి భారీగా మండుతున్నాయి ప్రజలు అవసరమైతే తప్ప బయట తిరగకూడదని తెలిపారు దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలి ప్రయాణాలలో తాగునీటిని వెంట తీసుకెళ్లాలి నీటి శాతం ఎక్కువగా ఉంటే పండ్లు కూరగాయలు తినాలి ఎండలో బయటకు వెళ్తే గొడుగు టోపీ ఎలిమెంట్ వంటివి ఉపయోగించుకోవాలి చల్లని నీరు తాగకూడదు మరియు పగటివేలలో కాకుండా ఉదయం సాయంత్రం వేళ్లలలో బయటకు వెళ్లాలి అని సూచించారు ఆల్కహాల్ టీ కాఫీలు ఎక్కువగా తాగకపోవడం ఆరోగ్యానికి మంచిదని ఆస్మా క్లినిక్

# ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



నారాయణఖేడ్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని చాప్ట.కె చాప్ట.బి గ్రామలలో ప్రచారం ప్రారంభించి పాల్గొని ప్రజలను ఉద్దేశించి డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి నగేష్ షట్కర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని నారాయణఖేడ్ లో జోడు ఎద్దులాగా ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఉంటారని వారు తెలిపారు అభివృద్ధికి ఓటు వేసి నారాయణఖేడ్ ను అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మండల కార్యకర్తలు నాయకులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండలంలోనిచెఱకు శ్రీనివాస్ రెడ్డి (సిఎస్ఆర్) కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్. చెరుకు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ గజాబింకర్ బాలరాజు,మాజీ రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ వంగ బాల్ రెడ్డి, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు బుధవ్వ బాల్ రెడ్డి, బోయ యాదగిరి, అకారం ఉపసర్పంచ్ మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఐదు గ్యారంటీలను అమలు చేసింది ఆ ఒక్కటి ఈ ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేస్తమని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు గృహ లక్ష్మి పథకంలో భాగంగా మంజూరు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘన స్వాగతం పలికిన కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి

**భారీగా తరలివచ్చిన బొల్లారం మున్సిపల్ ప్రజలు : ఎంపీ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటు వేయాలి కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు,పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ కి బొల్లారం 6 వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.వారితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని అత్యధిక మెజారిటీతో విజయం సాధించి తీరుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, రాజశేఖర్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు, మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిన్నారం సబ్ స్టేషన్‌లో 8ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



జిన్నారం మేజర్ న్యూస్:వేసవికాలం దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు గుమ్మడిదల విద్యాశాఖ ఏ డి ఈ శ్రీకాంత్ తెలిపారు.సోమవారం జిన్నారం విద్యుత్ సబ్ స్టేషన్ లో 8ఎంవిఏ కెపాసిటీ గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు గృహ వినియోగదారులకు నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడం కోసం ఒక కోటి 30 లక్షల రూపాయలతో అదనపు ట్రాన్స్ఫార్మర్లను సోమవారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఈ ఏ డి ఈ రామస్వామి, ప్రొటెక్షన్ ఏ డి ఈ వెంకటేష్, బొంతపల్లి ఏఈ రవీందర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిన్నారం సబ్ స్టేషన్ లో 8ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



జిన్నారం మేజర్ న్యూస్:వేసవికాలం దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు గుమ్మడిదల విద్యుత్ శాఖ ఏ డి ఈ శ్రీకాంత్ తెలిపారు.సోమవారం జిన్నారం విద్యుత్ సబ్ స్టేషన్ లో 8ఎంవిఏ కెపాసిటీ గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు గృహ వినియోగదారులకు నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడం కోసం ఒక కోటి 30 లక్షల రూపాయలతో అదనపు ట్రాన్స్ఫార్మర్లను సోమవారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఈ ఏ డి ఈ రామస్వామి, ప్రొటెక్షన్ ఏ డి ఈ వెంకటేష్,ఏ ఈ రాజు,బొంతపల్లి ఏఈ రవీందర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బీరప్ప–కామరాతి కళ్యాణ మహోత్సవం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ బీరప్ప పెద్ద పండుగలో భాగంగా సోమవారం స్థానిక బీరప్ప ఆలయంలో పెద్ద పట్నం వేసి కామరాతి సహిత బీరప్ప కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు బీర్ల పూజారులు తమ సాంప్రదాయ పద్ధతులలో కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. కాగా బిఆర్ఎస్ మద్దూరు దూల్మిట్ట మండల శాఖ అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ మంద యాదగిరి కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల రాములు కురుమ సంఘం దూల్మిట్ట మండల అధ్యక్షులు బర్మా రాజ మల్లయ్య హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన జిన్నారం

## జై కాంగ్రెస్ నినాదాలతో దద్దరిల్లిన జిన్నారం

చేతి గుర్తు పై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి నీలం మధును ఆశీర్వదించాలని కోరిన:నిర్మల జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పటాన్ చెరు నియోజకవర్గం లోని జిన్నారం మండలంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కి మద్దతుగా జిన్నారం గ్రామంలో జన జాతర సభలో డిసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి , పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చేతి గుర్తు పై ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ని భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఊట్ల గ్రామం లోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారం జగన్నాథ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పూరి జగన్నాథ దేవాలయాన్ని ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాయికోడ్ మండల విస్తృత సమావేశానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ రాక



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం మంగళవారం నాడు ఎస్ ఎస్ పి పాటిల్ నల్లంపల్లి చౌరస్తా ఫంక్షన్ హాల్ లో మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నరసింహులు తెలిపారు ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ హాజరు కానున్నారు కావున పెద్దలు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు ఎన్ఎస్యుఐ నాయకులు పేరుపేరునా అందరూ వచ్చి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు తెలిపారు